క్లుప్తంగా

ఎల్కపల్లిలో పోషణ్ పక్షోత్సవాలు



పౌష్టికాహారం తయారు చేస్తున్న అంగన్‌వాడీలు

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని ఎల్కపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం లబ్ధిదారులకు పౌష్టి కాహారం తయారీపై పోటీలు నిర్వహించారు. సూపర్‌వైజర్ హసీనా మాట్లాడుతూ గర్భిణు లు, బాలింతలు, పిల్లల్లో పోషకాహార లోపం నివారించటానికి ఆయా కేంద్రాల్లో పోషణ్ పక్షోత్సవాలను ప్రతీ ఏటా నిర్వహిస్తున్నామ న్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఘనపురం కావ్య, అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, పద్మ, చం ద్రకళ, ఉన్నీసా బేగం, గౌరమ్మ పాల్గొన్నారు.

ప్రతీ గ్రామం స్వచ్ఛత పాటించాలి

దహెగాం: ప్రతీ గ్రామం స్వచ్ఛత పాటిం చాలని ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్ అన్నారు. స్వచ్ఛత పారిశుధ్య నిర్వహణపై మూడు రోజుల శిక్షణలో భాగంగా మంగళవారం రెం డో రోజు మండలంలోని లగ్గాం గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఆయన మాట్లా డుతూ గ్రామంలో నిర్మించుకున్న మరుగు దొడ్లకు రెండు ట్యాంకులు ఏర్పాటు చేసు కోవాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, స్టీల్ గ్లాసులు, ప్లేట్లు వాడాల న్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో కల్పన, ఎస్‌బీఎం కోఆర్డినేటర్లు ఫణికుమార్, సాయి, రజినీకాంత్, పంచాయతీ కార్యదర్శు లు, సర్పంచులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

చింతలమానెపల్లి: విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎద గాలని ఐటీడీఏ డబ్ల్యూడీ మణెమ్మ అన్నారు. మండలంలోని బాబాపూర్ ఆశ్రమ పాఠశాల లో మంగళవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుక లలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామన్నారు. ఎంపీపీ డుబ్బుల నానయ్య, ఐటీడీఏ డైరెక్టర్ కొమురం మాంతయ్య, ఏటీడీవో ఖమర్ హుస్సేన్, జీసీడీవో శకుంతల, బీఆర్‌ఎస్ మం డల అధ్యక్షుడు డుబ్బుల వెంకన్న, సర్పంచ్ మారినేని లక్ష్మి పాల్గొన్నారు.

జిల్లాలో పండుగ సందడి



మామిడి కాయలు విక్రయిస్తున్న వ్యాపారులు

ఆసిఫాబాద్: తెలుగువారి నూతన సంవత్సరం శోభకృత్ నామ సంవత్సర ఉగాది పురస్కరిం చుకొని మంగళవారం జిల్లా కేంద్రంలో సందడి మొదలైంది. పట్టణంలోని మార్కెట్‌లో ఉగాది పచ్చడి సామగ్రితో పాటు పూజా సామగ్రి కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి కన బరిచారు. కొత్త చింతపండు, వేపపూత, మామిడికాయలు, కొత్తబెల్లంతో పాటు ఇతర సామగ్రి కొనుగోలు చేశారు.

భక్తిశ్రద్ధలతో అమావాస్య వేడుకలు

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలో ఉగాది పర్వ దినానికి ముందు వచ్చే అమావాస్య పండు గను ఘనంగా జరుపుకున్నారు. విశ్వబ్రాహ్మ ణులు శోభకృత్ నామ సంవత్సరానికి స్వా గతం పలుకుతూ ఇండ్లలో ప్రత్యేక పూజలు చే శారు. కులవృత్తి పరికరాలతో పాటు పోతులూ రి వీరబ్రహ్మేంద్ర స్వామికి పూజలు చేశారు.

కాసులు కురిసేనా..!

- జిల్లాలోనే అతిపెద్ద వార సంత
- ప్రతీ ఏడాది జీపీకి రూ.లక్షల్లో ఆదాయం
- సౌకర్యాలు లేక ప్రజల ఇబ్బందులు
- రేపు కౌటాల వారసంత వేలం



కౌటాలలో రోడ్డుకు ఇరువైపుల వారసంత దుకాణాలు

కౌటాల: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే అతిపెద్ద వారసంతగా కౌటాల వారసంతకు పేరుంది. సోమ వారం నిర్వహించే ఈ వారసంతకు కౌటాల, చింత లమానెపల్లి, బెజ్జూర్, సిర్పూర్(టి) మండలాలతో పాటు మహారాష్ట్ర ప్రాంతం నుంచి వ్యాపారులు, వినియోగదారులు వేల సంఖ్యలో వస్తుంటారు. సం తలో కూరగాయలతో పాటు నిత్యావసర సరుకులు, బట్టలు, స్టీల్ వస్తువులు, ఎద్దుల అలంకరణ వస్తువు లను ప్రజలు కొనుగోలు చేస్తుంటారు. ప్రతీ వారం నిర్వహించే వారసంతలో రూ.లక్షల్లో వ్యాపారం జరుగుతోంది. సంతరోజు దాదాపు రూ.50 లక్షల పైనే లావాదేవీలు జరుగుతున్నట్లు స్థానిక వ్యాపారు లు చెబుతున్నారు. దీంతో సంతరోజు మండల కేం ద్రం జనసంద్రంగా మారుతోంది.

జీపీకి ఆదాయం

మండల కేంద్రంలోని వారసంతతో పాటు పశువుల సంతతో ప్రతీ ఏడాది జీపీకి రూ.లక్షల్లో ఆదాయం వస్తోంది. ఏడాదికి కౌటాల గ్రామ పంచాయతీకి వారసంతతో సుమారు రూ.7 లక్షల వరకు ఆదాయం వస్తుండగా, పశువుల సంతతో సుమారు రూ.12లక్షలపైనే ఆదాయం వస్తోంది. పశువుల, వార సంతలకు వేలందారులు పోటాపోటీగా వేలం పాడుతుంటారు. ఈసారి వేలం ధర కూడా పెరగవ చ్చని వేలందారులు పేర్కొంటున్నారు.

సంతల్లో సౌకర్యాలేవి..?

గ్రామ పంచాయతీకి వారసంతతో రూ.లక్షల్లో ఆదాయం వస్తున్నా గ్రామ పంచాయతీ అధికారులు వారసంతలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. వారసంత స్థలాన్ని కొందరు అక్రమదారులు కబ్జా చేయడంతో వారసంతలో వ్యాపారులకు స్థలం సరిపోవడం లేదు. దీంతో వ్యాపారులు కౌటాల -బె జ్జూర్ ప్రధాన రోడ్డుకు ఇరువైపులా విక్రయాలు చేస్తు న్నారు. దీంతో సంతరోజు ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. వారసంతలో సులభ్ కాంప్లెక్స్‌లు కూడా లేకపోవడంతో వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పశువుల సంత లో సైతం కనీస సౌకర్యాలు లేక, మూగజీవాలు ఎం డలో ఎండుతూ, వానలో తడుస్తున్నాయి. వార సం తల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని వ్యాపారులు, వినియోదారులు, ప్రజలు కోరుతున్నారు.

రేపు వారసంత వేలం

మండల కేంద్రంలో ప్రతీ సోమవారం నిర్వహిం చే వారసంతకు అధికారులు ఈనెల 23న వేలం నిర్వహించనున్నారు. గ్రామ పంచాయతీ కార్యా లయంలో గురువారం పశువుల సంత, వారాం తపు సంతల వేలం నిర్వహించనున్నట్లు కౌటాల సర్పంచ్ వొజ్జల మౌనిష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్. సాయికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో పాల్గొనే వారు వార సంతకు రూ.75 వేలు, పశువుల సం తకు రూ.50 వేలు డిపాజిట్ చేయాలని పేర్కొ న్నారు. ఆసక్తి గల వారు రేపు ఉదయం 10.30 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సకాలంలో హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

పెండింగ్ కూలి వెంటనే చెల్లించాలి



కూలీలను అడిగి సమస్యలు తెలుసుకుంటున్న జెడ్పీటీసీ సంతోష్

రెబ్బెన: ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు గత సంవత్సర కాలంగా పెండింగ్ ఉన్న కూలీ డబ్బులను వెంటనే చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ వేముర్ల సంతోష్ అన్నారు. మంగళవారం మండలంలోని పాశిగాంలో ఉపాధిహామీ కూలీలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూలీలు గత సంవత్సరం పని చేసిన కూలీ డబ్బులు ఇప్పటివరకు అందలేదని జెడ్పీటీసీ దృష్టికి తీసుకెళ్లారు. కూలీ చెల్లింపుల్లో జాప్యానికి గల కారణాలను టీఏ ద్వారా తెలుసుకు న్నారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో సమస్య ఉందని టీఏ తెలపడంతో వెంటనే డీఆర్ డీఏ పీడీ సురేందర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కొత్తగా ఏర్పడిన పంచాయతీల్లో సాఫ్ట్‌వేర్ సమస్య కారణం గా కూలీలకు డబ్బులు అందటం లేదని పీడీ తెలిపారు. త్వరలోనే సమస్యను పరిష్కరించి కూలీలకు డబ్బులు అందేలా చూస్తామని పీడీ హామీ ఇచ్చారు. సర్పంచ్ మోర్లె శ్రీనివాస్, ఉపాధిహామీ కూలీలు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే బీఆర్‌ఎస్ లక్ష్యం



భూమిపూజ చేస్తున్న జెడ్పీ వైస్‌చైర్మన్ కృష్ణారావు

కాగజ్‌నగర్‌రూరల్: గ్రామాలను అభివృద్ధి చేయ డమే బీఆర్‌ఎస్ సర్కార్ లక్ష్యమని జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. మండలంలోని అంద వెల్లి గ్రామంలో సీసీ రోడ్డు, పాఠశాల ప్రహరీ నిర్మా ణ పనులకు భూమిపూజ చేశారు. ఆయన మాట్లా డుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించ డంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముందుంటుంద న్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగన్న, ఎంపీటీసీ శ్యాంరావు, మాజీ ఎంపీటీసీ పిర్సింగుల పోచయ్య, మాజీ సర్పంచ్ రాజేందర్, ఉపసర్పంచ్ వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల కోసం ఆరోగ్య క్లినిక్‌లు



సిబ్బందికి సూచనలిస్తున్న పరిశీలకుడు

దహెగాం: మహిళలకు మెరుగైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళా క్లినిక్‌లను ఏర్పాటు చేసిందని మహిళా క్లినిక్ రాష్ట్ర పరిశీలకుడు నాగం మల్లేశ్వర్‌రావు అన్నారు. మంగ ళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళాక్లినిక్‌ను పరిశీలించారు. ప్రతీ మంగళవారం మహిళలకు ఆరోగ్య పరీక్షలు ఎలా నిర్వహిస్తున్నారని ఆరా తీశారు. వైద్యాధికారి స్పందన, సిబ్బంది ఉన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

దహెగాం: అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయాధికారులు పరిశీలించారు. మండలం లోని ఐనం, లగ్గాం, ఒడ్డుగూడ, గెర్రె, గిరవెల్లి తదితర గ్రామాల్లో ఏఈవోలు శోభన్, వెన్నెల, సుష్మితలు పరిశీలించారు. ఎన్ని ఎకరాల్లో పంటలు సాగు చేశారు, ఎంతమేరకు నష్టం కలిగిందని రైతు లను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టం వివ రాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని వారు పేర్కొన్నారు.

పెంచికల్‌పేట్: మండలంలోని దరోగపల్లి గ్రామం లో రైతులు సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న పం టలను మంగళవారం ఏఈవో గౌసియాబేగం పరిశీలించారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు క్లోరోన్ ట్రి నిఫోల్ 60మి.లీ, ఆకుము డత నివారణకు ప్రోపికోనజోల్ లీటరు నీటికి 1ఎం ఎల్ కలిపి ఎకరానికి పిచికారీ చేయాలని సూచిం చారు. వ రిలో కాండం తొలుచు పురుగు నివార ణకు కా ర్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లీటరు నీటికి క లిపి పిచికారీ చేయాలని సూచించారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



కార్యక్రమంలో డీఈవో అశోక్

ఆసిఫాబాద్‌రూరల్: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో అశోక్ అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ ఉన్నత పాఠ శాలలో నిర్వహించిన పదో తరగతి వీడ్కోలు కార్య క్రమానికి ఆయన హాజరయ్యారు. ఆయన మాట్లా డుతూ లక్ష్యంతో చదివి 10 జీపీఏ సాధించిన విద్యా ర్థులకు బాసరలో ఐఐఐటీ సీటు వస్తుందన్నారు. జెడ్పీటీసీ నాగేశ్వర్ రావు, ఎంపీపీ మల్లికార్జున్, ఉద య్ బాబు, హెచ్‌ఎం సుభాష్‌బాబు, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

జగదాంబ ఆలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ పూజలు



దర్శించుకుంటున్న జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి

రెబ్బెన: గోలేటి విలేజ్‌లోని జగదాంబ, సేవాలాల్ ఆలయంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి హాజరయ్యారు. బోగ్ బండార్ పూజలో పాల్గొ న్నారు. అనంతరం జగదాంబ దేవిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ అజ్మీర బాబురావు, సర్పంచ్ పోటు సుమలత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, అజ్మీర బలరాం నాయక్, దుప్పా నాయక్, బిక్కు నాయక్, శంకర్‌నాయక్, సోమశేఖర్, లోకేష్ నాయక్, కిషన్ నాయక్, మోహన్ పాల్గొన్నారు.

తపాలా బీమాతో అధిక లాభం



రికార్డులు పరిశీలిస్తున్న సిరికొండ సతీష్

వాంకిడి: తపాల శాఖ ఆధ్వర్యంలో అందిసున్న బీమా పాలసీలతో తక్కువ ప్రీమియం చెల్లించి ఎక్కువ బోనస్ పొందవచ్చని సిర్పూర్, కాగజ్‌నగర్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సిరికొండ సతీష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని తపాల కార్యాలయంలో వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులు పరిశీలించారు. తపాలశాఖ ఆధ్వర్యంలో తీసుకొచ్చిన నూతన సదుపాయాలను ప్రజల దృ ష్టికి తీసుకెళ్లాలని, నూతన పాలసీ విధానాలు, వాటి వల్ల పొందే లాభాలపై అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. వాంకిడి సబ్‌పోస్ట్ మాస్టర్ అవినాష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు లతీఫ్, సచిన్, శివ, డాక్ సేవక్ సాజిద్, సిబ్బంది ఉన్నారు.

అక్రమ వెంచర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



ఫిర్యాదు చేస్తున్న డీవైఎఫ్‌ఐ నాయకులు

ఆసిఫాబాద్‌అర్బన్: మండలంలోని పలు ప్రాంతాల్లో రోజురోజుకు వెలుస్తున్న అక్రమ వెంచర్లపై ప్రభు త్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ డిమాండ్ చేశారు. అక్రమ వెంచర్లకు అడ్డుకట్ట వేయాలని మంగళ వారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ రామ్మోహన్‌కు తన కార్యాలయంలో డీవైఎఫ్‌ఐ నాయకులు ఫిర్యాదు చేశారు. అంకుసాపూర్, జెండగుడా, బురు గ్గుడ, సందీప్‌నగర్, రవిచంద్రకాలని, గుండి రోడ్డు, గొడవెల్లి, భాగ్యనగర్, టీఆర్‌నగర్, రాజుర గ్రామా ల్లో అధికంగా అక్రమ వెంచర్లు వెలుస్తున్నాయ న్నారు. రాజంపేట పరిధిలోని చెక్‌పోస్ట్ వద్ద ప్రభుత్వ బీడీపీపీ భూమిలో వెంచర్లు వేసుకొని భవ నాలు పూర్తి చేశారన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్‌మార్, టీకానంద్‌లు ఉన్నారు.

డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న జెడ్పీటీసీ అజయ్‌కుమార్

వాంకిడి: మండలంలోని బెండార మోడల్ డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ జెడ్పీటీసీ అజయ్‌కు మార్ మంగళవారం జిల్లా పాలనాధికారి బోర్కడె హేమంత్ సహదేవరావును ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యార్థులకు కనీస వసతులు కరువయ్యాయని, నీటి సౌకర్యం, రోడ్డు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరిం చాలని కోరారు.

కార్మికులు రక్షణ పరికరాలు ధరించాలి



బహుమతులు అందజేస్తున్న ఈఈ రాజేంద్రప్రసాద్

రెబ్బెన: ప్రమాదాల నివారణకు కార్మికులు రక్షణ పరికరాలు ధరించి విధులు నిర్వహించాలని ఈఈ సివిల్ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి, మాదారం సివిల్ కార్యాల యాలతో పాటు సీహెచ్‌పీ వద్ద రక్షణ వారోత్సవాల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్మికులకు పని ప్రదేశాల్లో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్లు రాజయ్య, శ్రీనివాస్, నాగేంద్ర పాల్గొన్నారు.

కేజీబీవీ సందర్శన



కేజీబీవీ పరిసరాలను పరిశీలిస్తున్న డీఐఈవో

దహెగాం: మండల కేంద్రంలోని కేజీబీవీని మంగళ వారం డీఐఈవో శ్రీధర్ సుమన్ సందర్శించారు. ముందుగా ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం కేజీబీవీ నూతన భవనంలో ఉన్న సౌక ర్యాలను ఎస్‌వో రమాదేవిని అడిగి తెలుసుకు న్నారు.

ఎమ్మెల్యేల పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యేలు

ఆసిఫాబాద్: ఇటీవల వాంకిడి మండలం బెండార వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మాలి సంఘం జిల్లా అధ్యక్షుడు నాగోశ శంకర్‌ను మంగళవారం ఆసిఫాబాద్, సిర్పూర్ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప జిల్లా కేంద్రంలోని పునరావాస కాలనీలోని తన నివాసంలో పరామర్శించారు.

సంక్షిప్త వార్తలు

సీసీరోడ్డు పనులు ప్రారంభం

చింతలమానెపల్లి: మండలంలోని దిందా గ్రామం లో మంగళవారం సీసీరోడ్డు పనులను ఎంపీపీ డుబ్బుల నానయ్య ప్రారంభించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు డుబ్బుల వెంకన్న, సర్పంచ్ దుర్వ యశోద, ఉప సర్పంచ్ డగె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్ల పరిశీలన

కాగజ్‌నగర్‌రూరల్: మండలంలోని ఈజ్‌గాం గ్రామంలో నిర్మిస్తున్న సీసీ రోడ్లను మంగళవారం ఇన్‌చార్జి ఎంపీడీవో గౌరీశంకర్ పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వేగవంతంగా పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎంపీటీసీ కుమార్, పంచాయతీ కార్యదర్శి సుమలత ఉన్నారు.

వాంకిడిలో..

వాంకిడి: మండలంలోని నవెగూడ గ్రామంలో రూ.4 లక్షల ఉపాధిహామీ నిధులతో నిర్మించిన సీసీరోడ్డు పనులను ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ వడై శంకర్, పంచాయతీ కార్యదర్శి సౌమ్య పాల్గొన్నారు.

పెయింటింగ్ వర్కర్స్ సొసైటీ సమావేశం

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్‌లో మంగళవారం పెయింటింగ్ వర్కర్స్ సొసైటీ సమావేశాన్ని సొసైటీ కార్యాలయంలో నిర్వహించి పలు అంశా లపై చర్చించారు. పెయింటింగ్ కార్మికులు ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని నిర్ణయించారు. నాయకు లు నరేష్, సయ్యద్ ఖాజా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కాగజ్‌నగర్‌టౌన్: రాష్ట్రంలో ఇటీవల కురిసిన వడ గళ్ల వానతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేల ఎక రాల్లో పంట నష్టం జరిగిందని, నష్టపోయిన రైతు లను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని టీడీపీ ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు గుళ్లపల్లి ఆనంద్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

విగ్రహావిష్కరణకు ఆహ్వానం

కాగజ్‌నగర్‌టౌన్: బారేగూడ గ్రామంలో వచ్చే నెల 11న నిర్వహించ తలపెట్టిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే విగ్ర హాల ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా రావాలని మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండు గురె శ్యాంరావును మంగళవారం గ్రామ కమిటీ నాయకులు కోరారు.

చలో ఢిల్లీ మజ్దూర్, కిసాన్ ర్యాలీని జయప్రదం చేయాలి

కాగజ్‌నగర్‌టౌన్: సీఐటీయూ ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న నిర్వహించ తలపెట్టిన చలో ఢిల్లీ మజ్దూర్, కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు ముంజం ఆనంద్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం స్థానిక ఎల్లాగౌడ్ తోట వాటర్ ట్యాంక్ వద్ద మున్సిపల్ కార్మికులతో కలిసి చలో ఢిల్లీ కరపత్రా లను విడుదల చేశారు.

ఈత చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని దహెగాం మండలం కొత్మీర్ గ్రామం, దుబ్బగూడెంలో తాటి, ఈత చెట్లను నరికి వేసిన దోషులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం రాత్రి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసరి ఆంజనేయ గౌడ్, జిల్లా అధ్యక్షుడు కోంద్ర మనోహర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో అబ్కారీ స్టేషన్‌లో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.

పోస్టర్ ఆవిష్కరణ

దహెగాం: సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రలను ఈనెల 23 నుంచి 29 వరకు నిర్వహిస్తున్నట్లు సం ఘం జిల్లా కార్యదర్శి కోత శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జన చైతన్య యాత్ర వాల్ పోస్ట ర్‌ను ఆవిష్కరించారు. సీపీఐ ఎం సభ్యులు నేర్పె ల్లి అశోక్, మండల కార్యదర్శి కొడప సాంబయ్య, కార్యవర్గ సభ్యులు నల్లి దామోదర్, సిడాం శంక ర్, శ్యాగం కమల, కిష్టయ్య, శంకర్ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌అర్బన్: కేంద్ర ప్రభుత్వం అనుస రిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 24న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జనచైతన్యయాత్రను ప్రజలు విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అల్లూరి లోకేష్ కోరారు. మంగళవారం జిల్లా కేం ద్రంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం లో ఆయన మాట్లాడారు.

వాంకిడి: మండలంలోని బంబార గ్రామంలో సీపీఐ(ఎం) జన చైతన్యయాత్ర పోస్టర్లను మంగ ళవారం విడుదల చేశారు. మండల నాయకుడు బొరికర్ వినోద్, రాజేశ్వర్, సాలక్క, ప్రకాష్, మల్లేష్, రమేష్ పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌తో బొగ్గు తీసే ప్రయత్నం విరమించుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియాలోని కైరిగూడ ఓసీపీలో సింగరేణి కార్మికు లు తీయాల్సిన బొగ్గును ప్రైవేటు కాంట్రాక్టర్ ద్వారా తీసే ప్రయత్నా లను విరమించుకోవాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం టీబీజీకేఎస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, బీఎంఎస్ కార్మిక సంఘాల ఆధ్వ ర్యంలో కైరిగూడ ప్రాజెక్టు అధికారి ఉమాకాంత్‌ను కలిసి వినతిపత్రం అందజే శారు. టీబీజీకేఎస్ నాయకులు మల్రాజు శ్రీనివాస్‌రావు, ప్రకాష్‌రావు, మం గీలాల్, చంద్రశేఖర్, వెంకటేష్, ఏఐటీయూసీ నాయకులు తిరుపతి, రాజేష్, మారం శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ నాయకులు స్వామి, బీఎంఎస్ నాయకులు తిరుపతిలు పాల్గొన్నారు.